# "నిజం నవ్వింది"

## —ఎస్. ఆర్. శేషుబాబు

"గౌరీ ఇట్టా రాయే, తలుపు సరిగ్గా వేసి తొందరగా రాయే, నీకు మాంచిమాటొకటి సెప్తాను" అంటున్న రాముడి మాటలకు గౌరి మూతిముడుచుకొని బయటకు చూస్తూ కూర్చుంది. రాముడు గౌరిదగ్గరగా వచ్చి నడుంమీద చెయ్యేసి కళ్ళల్లోకిచూస్తూ "ఓయబ్బో. ఏందా అలుగుడు, లోపలికి రాయే అంటే మాటా మంచీ లేకుండా ఇట్టా కూకుంటే నాకసలు ఎట్టాగుంటాదో నీ వెరగవా గౌరీ, రాయే, శానా రాత్రైంది" అంటూ లాలనగా గౌరిని రెండుచేతులతో పైకి లేపాడు. గౌరి లేచి చేతుల్లోనుండి విడిపించుకొని

"అసలు నీలాంటోళ్ళతు నమ్మనే కూడదు. పొద్దున పనిలో కెళ్లేప్పుడు తొందరగా రామావా సినిమాకెల్దాం అని సెప్పినాగందా, తొందరగా రాకపోతే రాకపోయినావ్, ఇంత రాత్రిదాకా మీ అయ్యగారిదగ్గరేవుండాలా. ఇక్కడ నా నొక్కతె నీకోసం కాసుకూకుంటుందని తెల్దా, ఏంది రామావా నన్నిలా ఏడిపిత్తున్నావ్" అంటున్న గౌరిని దగ్గరగా లాక్కొని కళ్ళల్లోకి లాలనగా చూస్తూ

గౌరీ, ఇంత సిన్నయిసయానికే నీ కంతకోపం వత్తే ఎట్టాగే నేనసలు తొందరగానే రావాలనుకున్నానే, కానీ ఏం జరిగిందో తెలుసా ఇయ్యాల పట్నం నుండి రాధమ్మగారు వచ్చింది. — గౌరీ ఇప్పుడు రాధమ్మగారు శానా బాగున్నారే" అంటున్న రంగన్న కళ్ళల్లోకి చూసిన గౌరికళ్ళుమిలమిల మెరిశాయి.

"నిజంగా నామావా, రాధమ్మగారు వచ్చిందా, అయితే గోపాలందొరకూడ వచ్చాడా. పట్నంనుండి నాకు రాధమ్మగారు గాజులు తెత్తావని సెప్పింది. నా నంటే బలేయిదైపోతాదిమావా, అయితే మావా రేపు నేనుకూడ దొరగారింటికొచ్చినా రాధమ్మ తల్లిని కళ్ళారా సూసివత్తాను." అంటు లేచి తలుపువేసి మెల్లిగా గదిలోకి నడిచింది గౌరి అలా నడుస్తున్న గౌరి వెనుకనుండే చూస్తూ ఆ వయ్యారాన్ని, గౌరి అనురాగాన్ని తలచుకుంటూ మంచంమీద కూర్చున్నాడు గౌరి ప్రక్కనే వచ్చి కూర్చుంది. రెండు చేతులతో గౌరిని కౌగిలించుకొన్నాడు ఆనిండు కౌగిటకరిగిపోతూ గతంలో కెళ్ళారిద్దరు

రాముడు భుజంగంగారి దగ్గర పాలేరు. గౌరి ఆయింట్లో వంటమనిషి రాముడంటే గౌరికి ఒకరకమైన ప్రేమ వుంది. ఆరోజు భుజంగంగారింట్లో వ్రతం అందరూ ఆ హడావుడిలో వున్నారు. వంటగదిలో గౌరి పాలు కాస్తుంది. పాలు తెమ్మంటున్నారమ్మగారు అంటూ వచ్చిన రాముడు గౌరిని మింగేసేటట్లు చూస్తూ అలాగే నిలబడిపోయాడు

గౌరి కూడ రాముడ్ని చూస్తూ అలానేనిల్చుంది. పాలుపొంగిపోవటంతో ఇద్దరూ తేరుకొన్నారు. పాలగ్లాసందుకుంటున్న రాముడి చేతిని గట్టిగా పట్టుకొని. "రాముడూ" కలవరించినట్లు భుజంమీదుగా రెండుచేతులు వేసిపాలగ్లాసందుకొని దూరంగా పెట్టింది. రాముడీ పరిస్థితికి ఆశ్చర్యపడుతునాడు. ఎవరైనా చూస్తారేమోనని భయపడుతున్నాడు. ఇద్దరి చూపులు కలిశాయి. ఆరడుగుల రాముడివిగ్రహాన్ని తదేకంగా చూస్తున్నది ఆ వెలుగు నీడల్లో గౌరి సమస్త ప్రపంచాన్ని ధిక్కరించైనా రాముడి కౌగిట్లో కరిగిపోవాలన్న ఆకాంక్ష, వెలుగును నింపుకొన్న గౌరి కళ్ళుజ్వాజ్వల్యమానంగా వెలుగుతున్నాయ్ తను నమ్మకున్న రాముడ్ని చిరునవ్వుతో దగ్గరగా లాక్కొని అతని గుండెలమీద ముద్దుపెట్టుకుంది. రాముడు పరవశంతో గౌరిని తన బాహువుల్లో నలిపేస్తున్నాడు గౌరి ఆ పరవశంలో తేలిపోతూ రాముడూ మనిద్దరం హాయిగా పెళ్ళిచేసుకుందాం అప్పుడు ఇక మనిద్దరం ఎంచక్కా గడపొచ్చు అంటున్న గౌరి మాటలకు మధ్యలోనే లోపలినుండి గౌరీ పాలు తీసుకురావే అన్న పిలుపు విని ఇద్దరూ గబగబా విడిపోయారు.

నెలతిరక్కముందే గౌరి, రాముడు పెళ్ళి చేసుకున్నారు భుజంగంగారే వాళ్ళిద్దరికీ పెళ్ళిచేసి తన స్థలంలోనే ఇల్లు కట్టించి ఇచ్చాడు అప్పటినుండీ గౌరీ, రాముడు ఆ కొత్తింట్లో సంసారం పెట్టారు

ఆ అనుభవాలు హాయిగా నెమరు వేసుకుంటున్న రాముడు కళ్ళుతెరచి గట్టిగా నిట్టూర్పొకటి విడిచాడు గౌరి ఇంకా ఆ ఆనందతరంగాలనుండి విడివడలేదు మెల్లగా మంచందిగి దీపం ఆర్పివేసి తిరిగి మంచంమీద కొచ్చాడు రాముడు. ప్రక్కగా ఒరిగిలపడుకున్న గౌరిని దగ్గరగా లాక్కొని నడుంచుట్టూ తన బాహువుల్తో వలయాన్ని సృష్టిం

[తరువాయి 20వ పుటలో]

# "నిజం నవ్వింది"

[12వ పుట నుండి]

చాడు. ఆ వలయంలో యవ్వనోద్రేకంతో ఎగిసిపడుతున్న గౌరి వక్షోజాలు పుక్కిరిబిక్కిరౌతున్నాయి ఇద్దరి శరీరాల్లో విద్యుత్తు ప్రవహించినట్లు వేగిపోతున్నారు రాముడు తన మెడను చుట్టేసుకున్న గౌరి బుగ్గలు కందేలా ముద్దుపెట్టుకున్నాడు. గౌరి వచ్చినంత కాలం మనిద్దరం ఇట్టాగే వుండాలే అంటున్న రాముడ్ని ఇద్దరిమధ్యగాలికూడా రానంతదగ్గరగా లాక్కొంది.

గౌరి ఇక నేవత్తానే, ఆలస్యమౌతుంది అయ్యగారు ఇయ్యాల నన్ను చేను కాడ పడుకోమన్నారే. సిన్నదొర కూడ లేదు అందుకని నన్నేవచ్చి పడుకోమని సెప్పినాడు. మరి యిక నేపోతాఅంటూ మంచంమీదనుండి గౌరిని బలవంతంగా విడిపించుకొని లేచాడు. ఒక్క గంతులో తనూలేచి చీరసరిచేసికొని, జుట్టు సవరించుకుంటూ నేను కూడ వత్తామావా, ఇక్కడ నేనొక్క దాన్నుండలేను. నాకేటో భయమేత్తున్నది నన్నిడిసిపెట్టి యెల్లమాకుమావ అంటున్న గౌరిని సమాధానపరచి పొగాకు చుట్ట చుట్టుకొని దీపంతో ముట్టించుకొని చివరిసారిగా గౌరిని ముద్దుపెట్టుకొని బయట కొచ్చాడు.

"జాగర్తగా ఎల్లిరా మావా" అంటున్న గౌరిని కళ్ళల్లోకి చూసి పెదాల మీద చిలిపిగా ఒకచిటికేసివెళ్ళాడు. ఆ అనుభూతులతో తేలిపోతూ అలాగే నిలబడ్డ గౌరికి

"గౌరి కాస్తపుగాకు గిట్లాఇవ్వవే" అంటున్న భుజంగందొరగారి మాటలు విని త్రుళ్ళిపడి "ఏందిదొరా ఇయ్యాల ప్పుడిట్లావచ్చారు, ఆడు ఇప్పుడే చేను కాడికెళ్లినాడు పొగాకుతెత్తానుండండి దొరా" అంటూ లోపలికెళ్ళింది గౌరి. వెనుకనే లోపలికెళ్ళి తలుపుమూశాడు భుజంగం గౌరి ఇదిచూడలేదు పుగాకు తీసుకొని వెనక్కి తిరిగేసరికి ఎదురుగా భుజంగం మీసాలు దువ్వుకుంటూ ముసిముసి నవ్వులతో నిలబడ్డాడు గౌరికి ఎక్కడలేనిభయంవేసింది. భయంతో గుండెలు కొట్టుకుంటున్నాయి భుజం నిండుగా కొంగుకప్పుకొని "పుగాకిదిగోండి దొరా" అంటున్న గౌరిచేయి పట్టుకున్నాడు.

"దొరా ఏందిది, తమరి బిడ్డలాటి దాన్ని, నన్నొదలండి ఎవరైనా సూత్తే మంచిదిగాదు" అంటున్న గౌరిని అమాంతం కౌగిలించుకున్నాడు. గౌరి అరవటానికి ప్రయత్నంచేసింది కానీ లాభం లేకపోయింది. భుజంగం చేతుల్లో గౌరి గిలగిలతన్నుకుంటుంది మెల్లగా చీరను తీసి అవతల పారేశాడు నగ్నంగా తన చేతుల్లో నలిగిపోతున్న గౌరి అందచందాలు చూసి పిచ్చివాడై పోయాడు భుజంగం బలవంతంగా గౌరిని అనుభవించాడు. తలుపుచప్పుడవటంతో భుజంగం అమాంతం గౌరినిమంచంమీదనుండి లేపి తన రెండు కాళ్ళ మధ్యన గట్టిగా బంధించాడు చేలికర్ర మరచిపోయి వెళ్ళిన రాముడువచ్చి తలుపుకొడుతున్నాడు. ఎంతకూ తలుపు తియకపోవటంతో దొడ్లోనుండి లోపలికొచ్చాడు. ఎదురుగా లోపల ఆదృశ్యంచూసి నిశ్చేష్టుడైపోయాడు. ఆవేశం అలలైపొంగింది. విచక్షణా జ్ఞానశూన్యుడై ఎదురుగా చూరులో దీపం వెలుగులో తళతళ మెరుస్తున్న కత్తిని లాగి భుజంగం మీద కసిరాడు అంతే అంతవరకూ ఒక అబల తనశీలాన్ని కాపాడుకోలేక బొంగిపోయిన ఆ గది వాతరణంలో రక్తం ప్రవహించింది.

తెల్లవారింది. భుజంగంరాముడిచేట్లో హత్య చేయబడ్డాడన్న వార్త పూరంతా పాకిపోయింది. నిజంతెలియకపోయినా రాముడు అహంతకుడయ్యాడు. న్యాయనిర్ణయం జరిగింది, ఫలితంగా రాముడు జైలుపాలయ్యాడు రాముడి మనసులో ఉడుకుతమని ఫుడికిపోతున్న వుద్రేకం కట్టలుత్రెంచుకుంది కానీ ఏం లాభం, తన చేతుల కిప్పుడు ఇనుప సంకెళ్ళున్నాయి. పాలేరు భార్యను బలవంతం చేశాడన్న వార్తగాదు పూళ్ళ చెప్పుకుంటున్నది, డబ్బుకోసం ఆశపడి రాముడు భుజంగంగార్ని చంపాడన్న వార్త పూరూరాకోడై కూస్తుంది. రాముడు జైలుకెళుతున్నప్పుడు గౌరి కళ్ళు వర్షిస్తున్న మేఘాల్లావున్నాయ్. భుజంగంకొడుకు రంగారావు చొక్కా కాలరు సరిచేసుకుంటూ వెళ్ళాడు. ఈ స్థితిలో గౌరిబ్రతుకుగురించి ఆలోచించే వాళ్ళెవరూ లేరు. ఒక్క రంగారావు తప్ప రంగారావు కే గౌరిమీదమనసుంది.

కాలగర్భంలో నాలుగు సంవత్సరాలు గడిచాయి. ఈ నాలుగు సంవత్సరాలు రాముడు గౌరినితలవనిరోజంటూ లేదు గౌరి మొదట్లో వారానికోసారి జైలుకెళ్ళి రాముడ్నిచూసొచ్చేది. తరువాత, తరువాత అది కూడరావటం మానేసింది. రాముడు మానసికంగా చాలాబాధపడ్డాడు. మనిషి సగం అయిపోయాడు. తను తొందరపడ్డానేమోనన్న ఆలోచనకు తనలోతనే నవ్వుకొని కట్టుకున్న పెళ్ళాన్ని తన కళ్ళముందే ఎవరో బలవంతంచేస్తుంటే ఏమగవాడు మాత్రం చూస్తూవుండగలడు. ఆ క్షణంలో వెనుకాముందులాలోచించే ఆలోచనాజ్ఞానం యెందుకుంటుంది. ప్రతి కారవాంచతో పరవళ్ళు తొక్కుతూ వుంటే మనసుకు ఏ ఆలోచనల అడ్డు

[తరువాయి 18వ పుటలో]

## "నిజం నవ్వింది"

[20వ పుట నుండి]

గోడలు కడతాడు. అసంభవం మనిషి వుద్రేకుడు ఆ వుద్రేకంలో ఏదైనా చేస్తాడు. రాముడు జీవితంలోనూ యిదే జరిగింది ఫలితంగా యావజ్జీవ కారాగారశిక్ష పడింది. కాని అదృష్టంవల్ల రాముడు విడుదలయ్యాడు ఎవరో దేశనాయకుని శతదినోత్సవ సందర్భంగా ఖైదీలందరికి శిక్షాకాలం సడలించడంవలన రాముడు విడుదలయ్యాడు తన నాలుగేళ్ళ ఖైదీవాసంలో నే తిరిగి ఈ ప్రపంచాన్ని చూస్తానను కొని రాముడిమనసు ఆనందంతో ఎగిసిపడింది తన హృదయేశ్వరి గౌరిని తలచుకుంటూ ఆనందంతో పరుగులుతీస్తూ మధురంగా గొంతెత్తి హాయిగా కూనిరాగం తీశాడు, రాగం తారస్థాయి నందుకొని ఏవేవో పిచ్చిపిచ్చి పాటలుపాడుకుంటూ పూరిపొలిమేర్లు దాటాడు. వెంటనే ఒక ఆలోచన వచ్చింది. అసలిప్పుడు తను వస్తున్నట్లు గౌరికి తెలియదు, ఇప్పుడు తననిచూసి గౌరి సంబరపడిపోతుంది

"తను ఇంటిముందుకెళ్ళగానే గౌరి ఎదురుగా వస్తుంది. ఏమేగౌరీ, ఎట్లాగున్నావే అంటూ లోపలికితీసుకెళతాడు తరువాత నాసామిరంగా గౌరి అందాన్నంతా తాగియ్యాలి" ఇలాంటి ఆలోచనల్లోంచి తేరుకొని "మల్లెపూలు తీసుకెళ్ళాలి, గౌరికి పూలంటే మా చెడ్డఇష్టం" అనుకుంటూ గబగబానడచి గాంధీగారివిగ్రహంముందు పూలకొట్లో ఒక పావలాపూలు కొనుక్కొని ఈల పాట పాడుకుంటూగుడిసెవైపుకు పరుగెత్తాడు మసక మసకగా చీకటిపడుతుంది చుట్టుప్రక్కల గుడిసెల్లో అప్పుడే దీపాలు వెలిగిస్తున్నారు. అప్పటి వరకూ రెక్కలు కష్టంచేసి నాలుగు రూకలు సంపాదించుకొని హాయిగా ఇళ్ళకు చేరుకుంటున్నారు. గుడిసెల వాళ్ళు పశువులు కిలకిలా రావాలుచేస్తూ గూళ్ళకుచేరుకుంటున్నాయి. రాముడు గుడిసె ముందుకొచ్చాడు. గుడిసె తలుపులు మూసివున్నాయి. లోపల దీపం వెలుగుతుంది బయట మంచం వాల్చివుంది. రాముడు ఆ మంచంమీద పడుకొని, ఆకాశంలోకి చూస్తూ చుక్కల్ని లెక్కపెడుతున్నాడు "సంతబ్బాగౌరి యాడికెళ్ళినట్లు, తలుపేసుంది" అనుకుంటున్న రాముడికి లోపలినుండి నవ్వులు వినిపించాయి "యాందబ్బా లోపలెవరున్నారు" అనుకుంటూతలుపు తీశాడు- ఆశ్చర్యం, ఎదురుగా మంచం మీద గౌరీ,రంగారావు, ఇద్దరూ నగ్నంగానే వున్నారు. రంగారావు కౌగిట్లో గౌరి నలిగిపోతోంది. మధ్య మధ్యన గౌరిహాయిగనవ్వుతుంది. అంటే రంగారావూ, గవురీ...... ఆపైనిక ఆలోచించలేకపోయాడు

తను వూహించిన కలకరిగిపోయింది. ఈనిజం నిలువుగా తన పరువు తీస్తుంది. తనెవరికోసంఈ హత్యచేశాడో, ఇప్పుడా వ్యక్తి స్వయంగా అతని కొడుకుతో వుంది. భగవాన్ ఏమిటీ విపరీతం. ఇక ఒక్కక్షణం కూడ ఆలోచించలేకపోయాడు. గిరుక్కున వెనక్కి తిరిగాడు. వడివడిగా నడుస్తున్నాడు. రాముడిప్పుడు నిర్జీవంగా నడుస్తున్నాడు. సముద్రపు టొడ్డుకు చేరుకున్నాడు పెళ్ళయిన మొదట్లో గవురి మాటలు జ్ఞాపకమొచ్చాయి. "మావా, మనిద్దరం ఎప్పుడైనా, ఇడిపోతే మరల తిరిగి కలుసుకునే వరకూ నన్ను మరచిపోకుండా వుంటావా" "అవును ఇప్పుడు ఎవరు ఎవర్ని మరచిపోయారో" మనసులో నే గొణుక్కుంటు "నేనింకా ఎవరికోసం బ్రతకాలి నా సర్వస్వం అనుకున్న గవురిపరాయిదైంది అదిప్పుడు సెడిపోయింది. మధ్యన ఇక నేనెందుకు బ్రతకాలి" ఇలా ఆలోచిస్తున్న రాముడికి దారినపోతూ ఆపడతలిద్దరూ అనుకుంటున్న మాటలు వినిపించాయి.

"చూడవే రంగీ, రాముడు జైలు కెళ్ళినాక, అడిపెళ్ళాం గవురి సిన్న జమిందారుగారిని వుంచుకొందట, ఇప్పుడు నేరుగా గవురి ఇంట్లోనే వుంచుకుంటున్నాడట దొర. దాని జాతకమే మారిపోనాది పాపం రాముడికీ ఇసయం తెల్దేమో, తెలిస్తే ఆడెంత బాధపడ్తాడో"

"అవునేయెంకీ, నిజంగా రాముడు నిప్పంటిమనిసి ఆడికిది తగింది కాదు, ఎంత తెగించింది దొంగముండ''

ఇక వినలేకపోయాడు రాముడు- అవును తను బ్రతక్కూడదు. తనకిక చావేమేలు గవురి రంగారావు నుంచుకొంది అన్ననిజం రాముడ్ని చూసి భయంకరంగా నవ్వింది. అనవ్వుకిక తట్టుకొని ఎదురుతిరిగే ధైర్యం గాని, సాహసంగాని ఆశగాని రాముడికిక లేదు. కేవలం ప్రాణమున్న బ్రమానుగా మారిపోయాడు. కూర్చున్న చోటు నుండి లేచి అమాంతం సముద్రంలోకి దూకాడు. ఆ క్షణంలో వచ్చిన అలల మధ్య రాముడి శవం ఎక్కడా కనిపించలేదు. సముద్రం మామూలుగానే ప్రవహిస్తోంది. ★

